చుట్టం చూపు

ధూళిపాళ సీతాకుమారి



ఆదివారం వచ్చిందంటే సుబ్బలక్ష్మికి హడావుడి ఎక్కువవుతుంది. చీకటితో లేచి పనులన్నీ పూర్తి చేసుకోవాలి. ఆమె టైం టేబుల్‌లో మొదటి కార్యక్రమం స్నానానంతరం పూజతో మొదలవుతుంది. ఈలోగా పనిమనిషికి గిన్నెలు వేసి తోమిన తరువాత కడుక్కొని లోపల పెట్టుకోవడం, పాల పేకెట్లు తీసుకొని కాచి ఉంచడం, దొడ్లో ఉన్న పూల మొక్కలన్నింటినీ పలుకరిస్తూ పువ్వులన్నీ కోసుకొని పూజకు రెడీ చేసుకోవడం.

అప్పటికి ఎనిమిదిన్నర అవుతుంది. కాఫీ కలిపి తాను, భర్త తాగిన తరువాత వంట మొదలు పెడుతుంది. పదకొండున్నర కల్లా వంట పూర్తి చేసుకొని తనూ, మణి (ఆమె భర్త సుబ్రహ్మణ్యం) కలసి భోజనం చేసి ఒక అరగంట విశ్రాంతి తీసుకొని తరువాత రాజమండ్రి వెళ్లి ఏదో ఒక కొత్త సినిమా మ్యాట్నీ చూసి సాయంత్రం ఆరున్నరకు ఇంటికి చేరతారు. ఎందుకంటే ఆదివారం ఒక్క రోజే మణికి తీరిక ఉంటుంది. అందుకని ఆ రోజు తప్పని సరిగా వాళ్లిద్దరూ కలసి సినీమాకి వెళ్లే అలవాటు.

ఆ ఆదివారం కూడా సుబ్బలక్ష్మి పూజలో ఉంది. మణి ముందు గదిలో ఆంధ్రప్రభ 'అనుబంధం' చదువు కుంటున్నాడు.

"ఏం బావగారూ, కులాసానా?" అంటూ ఒక వ్యక్తి చేతిలో సంచీతో లోపలికి వచ్చాడు.

"ఆ... ఆ... కులాసాయే. రండి. కూర్చోండి" అని మణి లేచి అతన్ని ఆహ్వానించాడు. నిజానికి అతనెవరో గుర్తుకు రావడం లేదు మణికి.

ఇంతలో పూజ ముగించుకొని 'ఎవరొచ్చారబ్బా' అనుకుంటూ వచ్చిన సుబ్బలక్ష్మి 'నువ్వా, అన్నయ్యా. ఎంత సేపయింది వచ్చి. వదిన, పిల్లలు కులాసాయేనా?' అంటూ మర్యాదగా పలకరించింది.

"ఆ... అంతా బాగానే ఉన్నావమ్మా. మీ ఆయనేవిటి, నేను తెలియనట్లు ముఖం పెట్టాడు."

"ఇతను మా జెగ్గులన్నయ్యండీ. మా పెద బాబయ్య రెండో కొడుకు. గుర్తుకు రాలేదా?" అంది భర్తతో.

మణి మళ్లీ కొంతసేపు అతనికేసి చూసి "ఒహోహో. ఈయన జగన్నాథం బావగారు కదూ. మన పెళ్లిలో చూడటం అంతే. మనిషి కొంచెం లావెక్కాడు. పైగా బట్టతల. అందువల్ల వెంటనే గుర్తుకు రాలేదు. ఏమనుకోకండి బావగారూ" అన్నాడు.

"ఉండండి, కాఫీ తెస్తాను" అంటూ వంట గదిలో కెళ్లింది సుబ్బలక్ష్మి. 'ఆదివారం పూట దిగబడ్డాడు. వెంటనే పోతే బావుండును' అనుకుంటూ కప్పులలో కాఫీ పోసుకొని తెచ్చింది. అందరూ కాఫీలు తాగారు.

"ఏంటి విశేషాలు, అన్నయ్యా. బాబయ్య పోయాక అటూ రావడం కుదరలేదు. మీ పెద్దమ్మాయి చిట్టికి పెళ్లి చేశారా?"

"లేదమ్మా. మిమ్మల్ని పిలవకుండా చేస్తామా. ఈ ఊర్లో చిన్న పనుండి వచ్చాను. మిమ్మల్ని చూసి పోదామని కూడా వచ్చాను"

"నీకు మా మీదున్న అభిమానం అలాంటిదన్నయ్యా. లేచి స్నానం చెయ్యి" అంటూ పెరట్లోకి తీసికెళ్లి బాత్‌రూం చూపించింది.

ముందు గదిలోకి వచ్చి "ఆదివారం పూటా దాపురించాడు ఎలాగండీ" అంది భర్తతో. "ఏమో నాకేం తెలుసు. వెంటనే వెళ్లి పోతాడేమో చూడు" అన్నాడు మణి.

"అమ్మాయ్, సుబ్బులూ!" దొడ్లోంచి కేక.

"వస్తున్నానన్నయ్యా" అంటూ 'ఖర్మ, వంట ఎపుడవుతుందో' అని సణుక్కుంటూ వెళ్లింది సుబ్బలక్ష్మి.

" ఈ పంచె కొంచెం ఆరేయించి పెట్టమ్మా" అంటూ లోపలికి వచ్చి విభూతి పెట్టుకొని "దొరకునా ఇటువంటి..." అని కూనిరాగం తీస్తూ హాల్లో పడక కుర్చీలో కూర్చున్నాడు.

"లక్ష్మీ, నేను ఇపుడే వస్తాను" అంటూ బయటికెళ్లాడు మణి.

వంట పని మొదలు పెట్టింది సుబ్బలక్ష్మి. కూరల ధరలు మండిపోతున్నాయి. క్రితం రోజు కొన్న వంకాయల్లో ఒకటి మిగిలింది. మూడో నాలుగో బంగాళా దుంపలున్నాయి. రెండూ కలిపి కూర ఏసి పప్పుచారు పెట్టింది.

సమయం పన్నెండయింది. హాల్లోకి వచ్చి చూస్తే జగన్నాధం పడక కుర్చీలోనే గుర్రు పెట్టి నిద్రపోతున్నాడు.

'ఈ పూటకి ఇక వెళ్లడీ గ్రహం' అనుకుంటూండగా మణి వచ్చాడు.

"ఏమిటి దేవిగారు, ఈ రోజు టైం టేబుల్‌లో మార్పు వచ్చినట్టుంది. ఈ మహానుభావుడు ఇక్కడే సెటిల్ అయిపోయాడా. ఈ వేళ మనకి సినీమా ప్రోగ్రాం

ినట్లేనా?"

"అలాగే ఉంది. ఏం చేద్దాం ఇపుడు" అని దీనంగా
ంది.

ఏం చేస్తాం. తప్పదు" అని బట్టలు మార్చుకొని
ుంగీ కట్టుకొని "అతన్ని లేపు. భోజనాలు చేద్దాం"
న్నాడు మణి.

'జగ్గులన్నయ్యా, భోజనానికి లే' అని లేపింది అతన్ని.

జగన్నాధం లేచి "అబ్బో! అపుడే ఒంటి గంటయిందా.
ూంచి నిద్ర పట్టేసిందమ్మాయ్" అన్నాడు.

అన్నం వడ్డించి పిలిచింది సుబ్బలక్ష్మి. ఇద్దరూ
ోంచేశారు. జగన్నాధం ముందు గదిలోని మడత
ంచం మీద నడుము వాల్చి మళ్లీ గుర్రుపెట్టాడు.

"ఏవండీ ఇతనీ వేళకు మనకు తప్పేటట్టు లేదు.
ాయంత్రానికి కూరలు లేవు. ఏవైనా పట్టుకు రండి."
ంది సుబ్బలక్ష్మి.

సాయంత్రం ఐదింటికి లేచాడు జగన్నాధం.
ుబ్బలక్ష్మి ఇచ్చిన టీ తాగి "కొంచెం సేపట్లో వస్తానమ్మా'
అంటూ బయటకెళ్లాడు.

శీతాకాలం మూలాన ఆరున్నరకే చీకటిగా ఉంది.
నికి తోడు 'పవర్ కట్' ఒకటి. బయట వరండాలో
ూర్చుంది సుబ్బలక్ష్మి. ఇంతలో సుబ్రహ్మణ్యం వచ్చాడు.

"ఏంటోయ్ చీకట్లో కూర్చున్నావు. బుడ్డిదీపం
ులిగించలేదా?" అంటూ పక్కనే ఉన్న కుర్చీలో
ూర్చున్నాడు.

"ఏమండీ, దేవుడి దయవల్ల వీడి పనయిపోతే
ూవుండును. పాద్దున్నే పోతాడు కదండీ"

"ఏమో, నాకేం తెలుసు. అయినా, బలవంతంగా
ుమ్మనలేం కదా. చూద్దాం" అని మెల్లగా అన్నాడు మణి.

ఇంతలో జగన్నాధం కూడా వచ్చాడు. "పనయి
ోయిందా అన్నయ్యా" అంటూ ఆత్రుతగా అడిగింది
ుబ్బలక్ష్మి.

"లేదమ్మా. ఇంతకీ నే వచ్చిన పని ఏంటంటే -
ునవూర్లో గుర్నాధం గారి పెద్దబ్బాయి అప్పారావు
డూ. అతనికి అవసరం అంటే ఏడాది క్రిందట వెయ్యి
ూపాయలు బదులిచ్చాను. ఇంతవరకూ తిరిగి ఇవ్వలేదు.
ఈ మధ్యనే అతనికి ఈ ఊరు బదిలీ అయ్యింది.
లాగోలాగ ఆ బాకీ వసూలు చేసుకోవాలని వచ్చాను"
న్నాడు జగన్నాధం తాపీగా.

'చచ్చాంరా బాబూ. ఆ బాకీ ఎపుడు వసూలవు
ుందో, వీడెపుడు విరగడవుతాడో' అనుకున్నా రిద్దరూ
ుమనసులో.

వారిద్దరూ ఇంటి ఖర్చుల విషయంలో చాలా జాగ్రత్తగా
ుంటారు. దేనికెంత అవుతుందో ఏ విషయంలో ఖర్చు
ుగించుకోవాలో వారిరువురూ చర్చించుకొని ప్రతినెలా
ుచ్చితమైన బడ్జెటు వేసుకొని దాని ప్రకారం గడుపు
ుంటారు. అన్ని ఖర్చులూ పోను జీతంలోనే కొంత ఆదా
స్తారు. కూరగాయల ధరలు విపరీతంగా పెరిగాయని
న్న కొద్ది పాటి పెరట్లోనే కొద్దిగా తోటకూర, గోంగూర
గింజలు చల్లింది సుబ్బలక్ష్మి. ఒకపక్క దొండపాదు, పచ్చగన్నేరు చెట్టుపైకి కాకర పాదు పాకించింది. అవి అపుడపుడు నాలుగు కాయలు కాస్తున్నాయి. వాళ్లిద్దరికీ అపుడపుడు కూరలు కొనక్కర లేకుండా సరిపోతాయి. పాల పేకెట్లు, కాఫీపొడి, ఒకటేమిటి, అన్నిటి ధరలూ విపరీతంగా పెరిగాయి.

సుబ్బలక్ష్మి చాలా పొదుపైన ఇల్లాలు. తన భర్తకి వచ్చే జీతంలోనే అన్నీ సర్దుకొనే మనస్తత్వం ఆమెది. ఏనాడూ 'ఇది లేదని'కాని 'చాలదని' కానీ భర్తని చులకన చేసి మాట్లాడదు. సుబ్రహ్మణ్యానికి అదే సంతృప్తి. అతను కచ్చితమైన అభిప్రాయాలున్న వ్యక్తి. ఎవరి దగ్గర చేయి చాచడు, లంచాలు తీసుకోడు. భార్య అంటే అతనికి ఎంతో ప్రేమ. ఎందుకంటే ఆమెలోని సహన గుణం, సంతృప్తి అతని ఆత్మగౌరవాన్ని ఇనుమడింప చేశాయి.

వారిద్దరికీ ఉన్న హాబీ ఒక్కటే - అదే ఆదివారం రోజు ఒక సినిమా చూడటం. మిగతా రోజుల్లో ఎవరి కార్యక్రమాల్లో వారు బిజీగా ఉంటారు.

సుబ్రహ్మణ్యానికి ఆఫీసు ఒక దేవాలయం వంటిది. ఆ మాటే అతను తన కొలీగ్స్‌తో అంటాడు, 'మనకి జీవనాధారం ఈ ఉద్యోగం కదా. దేవుణ్ణి ఎందుకు ప్రార్థిస్తాం? సంపదనియ్యమని. మనకి ఈ ఆఫీసు వల్లే ప్రతీనెలా జీతం రూపంలో సంపద వస్తోంది. అటువంటపుడు మన ఆఫీసు దేవాలయం అంత పవిత్రమేనది కదా. అంతేకాదు. మానవసేవే మాధవసేవ అన్నారు మన పెద్దలు. మన విధులు మనం సక్రమంగా నిజాయితీతో నిర్వర్తిస్తే అది ప్రజాసేవ అవుతుంది. తద్వారా దైవసేవే అవుతుంది కదా.' ఆఫీసు సమయాల్లో సమయం వృధా చేస్తున్నా, సిగరెట్లు కాల్చినా అతను వెంటనే రియాక్టు అవుతాడు. 'ఏమండీ, మీరు దేవాలయానికి వెళితే లోపల సిగరెట్లు కాలుస్తారా? ఈ ఆఫీసు మన దేవాలయం. దయచేసి సిగరెట్లు కాల్చకండి. ఈ నిర్ణయం మీరు తీసుకొంటే దానివల్ల మీకు రెండు లాభాలు - ఒకటి, రోజులో కాల్చే సిగరెట్ల సంఖ్య తగ్గి డబ్బు ఆదా అవుతుంది. రెండోది - మీ ఆరోగ్యం కూడా బాగుంటుంది. పైగా మనపక్కనే పని చేస్తున్న లేడీస్ ఎంత అసౌకర్యం ఫీలవుతారో గమనించండి.' ఈ విధంగా అతను నచ్చచెప్పే తీరుకి మిగిలిన వారు కోపం తెచ్చుకోరు సరికదా తమ పద్ధతుల్ని మార్చుకొనే ప్రయత్నం చేసేవారు. అతని స్నేహశీలత వల్ల అతనంటే అందరికీ గౌరవం. ఎవరికి ఏ అవసరం వచ్చినా అతను పూనుకొని తగిన సహాయం చేస్తుంటాడు.

ఆఫీసు ప్రాంగణంలో అతను చెట్లు నాటి వాటికి నీళ్లు పోస్తాడు. క్రమేపీ అతని మిత్రులు కూడా ఆ పనిలో భాగస్వాములయ్యారు. పర్యావరణ పరిరక్షణకి ప్రతి వ్యక్తీ ఎవరి వంతు కృషి వారు చెయ్యాలన్నది అతని భావన. ప్రభుత్వాన్నీ, సమాజాన్నీ విమర్శించడం ఈ రోజుల్లో ఒక ఫ్యాషన్ అయిపోయింది. ఎవరి బాధ్యతల్ని వారు విస్మరిస్తున్నారు. ఏదో విధంగా సంపాదించెయ్యాలి అనే ఆరాటం ఎక్కువై మనిషి అన్యాయానికి తలవడుతున్నాడు. అపుడపుడు ఆలోచిస్తే సుబ్రహ్మణ్యానికి అదే బాధ కలిగిస్తుంది. అయితే, మనం మనతోటి వారిలో ఒక్కరిని మార్చగలిగే ఈ మార్పు అందరిలోనూ క్రమేపీ ప్రబలి మంచి వాతావరణం గల సమాజం ఏర్పడుతుందని అతని భావన.



తెల్లవారింది. యధాప్రకారం సుబ్బలక్ష్మి తన పూజ ముగించుకొని వచ్చేసరికి మణి, జగన్నాధం కూడా స్నానాలు చేసి హాల్లో కూర్చొని ఏదో మాట్లాడుకొంటున్నారు. ఇద్దరికీ టిఫిన్, కాఫీ ఇచ్చి వంట పని మొదలు పెట్టింది. వంట పూర్తి చేసి కేరేజీ సర్ది భర్తకి ఇచ్చింది. మణి ఆఫీసుకి వెళ్లి పోయాడు.

"నేనొకసారి బయటకు వెళ్లి వస్తానమ్మా" అంటూ వెళ్లాడు జగన్నాధం. పన్నెండు దాటాక వచ్చాడు. అతనికి భోజనం వడ్డించి 'పని అయిందా, అన్నయ్యా' అని

అడిగింది సుబ్బలక్ష్మి.

'లేదమ్మా. అతను ఏదో ఊరు వెళ్లాడని అతని భార్య చెప్పింది. ఏం చేస్తాం. ఎలాగోలాగ ఆ బాకీ వసూలు చేసుకోవాలి కదమ్మా' అంటూ భోజనం ముగించి లేచాడు.

గొంతులో పచ్చి వెలక్కాయ పడ్డట్టయింది సుబ్బలక్ష్మికి.

రాత్రి భోజనాలయ్యాక రహస్యంగా భర్తకీ విషయం చెప్పింది. 'చూద్దాం, రేపు పనయిపోతే వెళ్లి పోతాడుగా' అన్నాడు మణి.

మరునాడు కూడా దొడ్లో ఉన్న గోంగూర కోసి పప్పులో వేసి చారు పెట్టింది. మణి కేరేజీ తీసికొని ఆఫీసుకి వెళ్లిపోయాడు. జగన్నాధం తిరిగి తిరిగి ఒంటిగంటకి వచ్చాడు. భోజనం పెట్టింది సుబ్బలక్ష్మి. 'ఏం అన్నయ్యా, పనయిందా' అని అడిగింది తన ఆత్రుత బయటికి కనపడనీయకుండా.

'లేదమ్మా, తీరా వచ్చాను కదా, అమీతుమీ తేల్చుకోకుండా ఎలా వెళ్లను?' అన్నాడతను. సుబ్బలక్ష్మి మౌనంగా ఉండి పోయింది.

రాత్రి భోజనాలయ్యాక మళ్లీ ఈ విషయం భర్తకి చెప్పింది. ఇప్పట్లో వదిలేటట్లు లేడు. ఏం చెయ్యాలో' అంటూ దిగులు పడ్డాడు అతను. సుబ్బలక్ష్మికి మెరుపులాంటి ఆలోచన వచ్చి అతని చెవిలో చెప్పింది. మరుసటి రోజు పొద్దున్నే మణి వెళ్లి పోయాడు ఆఫీసుకి. జగన్నాధం కాఫీ తాగి బయటికి వెళ్లాడు. తిరిగి తిరిగి మధ్యాహ్నం వచ్చాడు. 'అమ్మాయి, ఈ వేళ కూడా పని అవలేదమ్మా' అంటూ భోజనానికి కూర్చున్నాడు. 'రోజూ ఈ ఆకుకూరా పప్పూ ఏమిటమ్మా, వేరే కూరలేం చెయ్యలేదా?'

'లేదన్నయ్యా, నిన్న సాయంత్రం కూరలు తెమ్మని మీ బావగారికి చెపితే మరచి పోయానన్నారు' అంది సుబ్బలక్ష్మి.

సాయంత్రం సైకిలుకి బుట్టలు తగిలించుకొని కూరలమ్మే అబ్బాయి ఆ వీధిలోకి వచ్చాడు. అతను రెండు మూడు రోజులకొకసారి పొరుగూళ్లనుంచి కూరలు కొనుక్కొని తెచ్చి అమ్ముతూ ఉంటాడు. కొంత మందికి అతని దగ్గర ఖాతాలు ఉన్నాయి. ఖాతాలు ఉన్నవాళ్లు 'ఎంత' అని ధరలు అడగరు. నెలాఖరుకి మొత్తం ఎంత అయిందో అతను చెప్తే కట్టగలిగితే మొత్తం కడతారు. లేకపోతే కొంత సొమ్ము కట్టి మిగిలినది బాకీ ఉంచుతారు. అతను కూడా 'అలాగేనమ్మా' అంటూ వెళ్లిపోతాడు. సుబ్బలక్ష్మికి ఖాతా పెట్టడం అంటే నచ్చదు. కావలసినవి కొద్దిగా డబ్బులిచ్చే కొంటుంది. ఖాతా అంటే వాళ్లు ఎక్కువ ధరలు వేస్తారనీ, తరువాత బాకీలు పెరిగి కట్టలేకపోతే వాళ్లు చులకనగా మాట్లాడతారని.

'అమ్మాయ్, కూరలబ్బాయి వచ్చాడమ్మా' అంటూ పిలిచాడు ముందు వరండాలో కూర్చున్న జగన్నాధం.

'నీకు నచ్చిన కూరలు తీసుకో అన్నయ్యా, బట్టలకి సబ్బు పెడుతున్నాను' అంటూ దొడ్లో నుంచే సమాధానం చెప్పింది సుబ్బలక్ష్మి.

'బాబూ, కూరలబ్బాయి. ఇలారా' అంటూ పిలిచి 'ఎలా ఇచ్చావు?' అని అడిగాడతన్ని.

'వంకాయలు నాలుగండి, బెండకాయలు మూడండి. దొండకాయలు కూడా మూడండి. కేరటు అయిదంటి. గోరు చిక్కుడు కూడా అయిదండి' అంటూ అన్నీ వరుసగా చెప్పాడతను. 'అన్నీ తాజా సరుకండి బాబూ. ఏం ఇవ్వమంటారయ్యా?'

'అన్నీ తలో కిలో వెయ్యి'

'ఆయ్ పట్టండి.' అంటూ అరుగు మీద పోసాడతను.

'పచ్చి మిర్చి అరకిలో, అల్లం పావుకిలో, కొత్తిమిర రెండు కట్టలు కూడా వెయ్యి.'

'ఆయ్, ఇవిగోనండి'

'ఎంతయింది బాబూ'

మొత్తం తొంభై ఆరు రూపాయలండి'

ఒక్కసారిగా అదిరిపడ్డాడు జగన్నాధం. 'ఏంటోయ్, అన్నీ నాలుగు, మూడు అని చెప్పి మొత్తం తొంభై ఆరంటావేమిటి?'

'ఆయ్, నే చెప్పినవన్నీ పావుకిలో రేట్లండి. తవరు తలా ఓ కిలో ఇమ్మన్నారు గదండీ. తవరే లెక్క చూసుకోండి.'

డబుల్ డెక్కర్

'ఆ సీన్ కట్ చేయాల్సిందే' అరిచాడు సెన్సార్ ఆఫీసర్

'అక్కడేముంది బస్సే కదా సార్' అడిగాడు నిర్మాత

'మామూలు బస్సా? డబుల్ డెక్కర్. చ, ఎంత సెక్సీగా ఉందో! కట్ చేయాల్సిందే'

ఆర్.డి.ఎస్. ప్రకాష్ *(భాగ్యనగర్)*

'ఏమిటీ, పావుకిలో రేట్లా?' రెట్టించాడు జగన్నాధం.

'అవునయ్యగారు, మొన్న వరదలకి తోట్లన్నీ పాడయి పోయాయండి. అందుకనే రేట్లు పిరంగా ఉన్నాయండి'

'సరేలే ఉండు' అంటూ లోపలికి వెళ్లి 'అమ్మాయ్, సుబ్బులూ, కూరలకి తొంభై ఆరయిందమ్మా' అన్నాడు.

'అలాగా అన్నయ్యా' అంటూ ఏదో వెతుకుతున్నట్లు నటించి అయ్యో, నా మతి మండ. మీ బావగార్ని డబ్బు లడగడం మర్చాను. నీ దగ్గరుంటే ఇచ్చెయ్, అన్నయ్యా' అంది.

కక్కలేక మింగలేక అన్నట్లయింది అతని పరిస్థితి. 'తిరిగి ఇచ్చేస్తే ఆ కూరలబ్బాయి తిడతాడేమో, తప్పదు' అని సణుక్కుంటూ వంద కాగితం ఇచ్చి చిల్లర తీసుకున్నాడు.

'నీకు ఏం కూరలు ఇష్టమో చెప్పన్నయ్యా, చేస్తాను. ఈ మూడు రోజుల నుంచి వట్టి ఆకుకూర పప్పు పెట్టాను. పాపిష్టిదాన్ని' అంటూ సానుభూతిగా అంది.

'పరవాలేదులే. మీ ఆయనికి కూడా ఇష్టమైనవి చెయ్యి'.

'అయ్యో, చెప్పడం మరచాను. మీ బావగారు ఏదో అర్జంటు పని మీద కేంపు కెళుతున్నాను. వారం దాకా రాను అని కబురు పెట్టారన్నయ్యా.'

'వారం రోజులే!'

'పరవాలేదులే అన్నయ్యా. నువ్వేమయినా పరాయి వాడివా. ఏమీ మొహమాట పడకు.'

మరునాడు ఉదయం స్నానం చేసి కాఫీ తాగి 'అమ్మాయి కొంచెం సేపట్లో వస్తాను' అని బయలు దేరుతున్న అతనితో 'అన్నయ్యా, ఏమనుకోకపోతే ఒక చిన్నపని చేసిపెట్టు. కాఫీ పొడి నిండుకుంది. ఒక ఆరకిలో కాఫీ పొడి పేకెట్టు, రెండు కిలోల పంచదార పట్టుకురా. కోటా పంచదార అయిపోయింది. అలాగే నీకు ఇష్టమైన స్నానం సబ్బు, ఒక పేస్టూ తెచ్చుకో. అవీ అయిపోయాయి' అంది సుబ్బలక్ష్మి.

'అలాగేనమ్మా' అంటూ ఆముదం తాగినవాడిలా ముఖం పెట్టి బయటకు వెళ్లాడు జగన్నాధం.

నాలుగు రోజులు గడిచాయి. మరునాడు చీకటితోనే అతన్ని లేపి 'ఎంచేతో పాలవాడు రాలేదన్నయ్యా. వెళ్లి ఈ వీధి చివర కేంద్రంలో రెండు పేకెట్లు పట్టుకురా' అంది.

'ఇదేం ఖర్మరా బాబూ' అంటూ తెగ బాధపడి పోయాడు జగన్నాధం. 'ఏదో ఇక్కడుంటే హోటలు ఖర్చు లేకుండా బాకీ వసూలు చేసుకుందామనుకుంటే, ఈ మహానుభావుడు ఇపుడే ఊరికెళ్లాలా?' అని మనసులో అనుకొని వెళ్లి పాల పేకెట్టు తెచ్చాడు.

మధ్యాహ్నం భోజనం చేసిన తరువాత 'అమ్మాయి, గుర్నాధం గారబ్బాయి ఇంకా రాలేదమ్మా. ఎపుడొస్తాడో తెలియదు. అంచేత నేను వెళ్లి వస్తానమ్మా' అంటూ సంచీ సర్దుకున్నాడు.

'అదేంటన్నయ్యా! మీ బావగారు వచ్చేవరకూ ఉండవా?'

'లేదమ్మా. ఇంటి దగ్గర అర్జంటు పనులున్నాయి. బావగారితో చెప్పు వెళ్లానని' అంటూ సంచీ తీసికొని గబగబా వెళ్లిపోయాడు జగన్నాధం.

'అమ్మయ్యా' అనుకొని సుబ్బలక్ష్మి పక్కింటి సరోజగారింటికెళ్లి భర్తకి ఫోను చేసింది వచ్చేయమని.

సుబ్రహ్మణ్యం వస్తూనే 'బ్రహ్మాండమైన ప్లాను వేశావోయ్, నీ తెలివి అమోఘం' అంటూ భార్యని కౌగిలించుకో బోయాడు.

'అబ్బ ఉండండి. ఏం చేస్తాం. నాకూ బాధగానే ఉంది. అలా చేస్తేనేగాని అతను విరగడవలేదు.' ఏదో ఒక పూటా, రోజూ అయితే పరవాలేదు గాని ధరలు మండిపోతున్న ఈ రోజుల్లో ఇన్ని రోజులు ఎలా భరించడం?' అంది సుబ్బలక్ష్మి.

కొంతకాలం తరువాత జగన్నాధం పెద్దమ్మాయి పెళ్లి శుభలేఖ వస్తే వెళ్లి ఇంతకు ముందు వాళ్లింట్లో అతను పెట్టిన ఖర్చుకి రెట్టింపు వేసి బహుమతి ఇచ్చేశారు వారి సంతృప్తికోసం.